క్లుప్తంగా

27, 28 తేదీల్లో సీనియర్ సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపిక

నిజామాబాద్‌నాగారం: సీనియర్ సాఫ్ట్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక ఈ నెల 27–28 తేదీల్లో నిర్వహించనున్నట్లు సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగామోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. 27న సీనియర్ మహిళలు సుద్దపల్లి గురుకుల పాఠశాల మైదానంలో ఉదయం 8 గంటలకు కోచ్ మౌనిక, లత పీఈటీలకు, 28న సీనియర్ పురుషుల జట్టు కోసం క్రీడాకారులు ఆర్మూర్ బాలుర గురుకుల పాఠశాల క్రీడా మైదానంలో ఉదయం 8 గంటలకు కోచ్ నరేష్, రాజేందర్‌కు రిపోర్టు చేయలన్నారు.

27న నెట్‌బాల్..

నిజామాబాద్‌నాగారం: జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27న సబ్ జూనియర్ బాలబాలికల విభాగంలో జిల్లాస్థాయి ఎంపికలు డిచ్‌పల్లి మండలం సుద్దలం గ్రామంలో ఉంటాయని అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు ఉదయం 10గంటలకు రావాలన్నారు. వివరాలకు 9440007004నంబర్‌నుసంప్రదించాలన్నారు.

అధికారులు సొంత వాహనాలను తొలగించాలి



నిజామాబాద్‌నాగారం: రాష్ట్రంలోని వివిధ జిల్లాలో ఆయాశాఖల జిల్లా స్థాయి అధికారులు సొంత వాహనాలు నడుపుతున్నారని వెంటనే వాటిని తొలగించాలని తెలంగాణ ఫోర్ వీలర్స్ డ్రైవర్స్, హైర్ వెహికిల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్ అన్నారు. సోమవారం జిల్లాలోని ఫోర్ వీలర్స్ డ్రైవర్స్, హైర్ వెహికిల్స్ అసోసియేషన్ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. జిల్లాలో 12 నుంచి 15 నెలలుగా వాహనాలకు రావాల్సిన బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. అధికారులు సొంత వాహనాలు పెట్టుకుని ప్రభుత్వం నుంచి బిల్లులను క్లెయిమ్ చేసుకుంటున్నారన్నారు. నాయకులు సమీర్, చాంద్‌పాషా, ఎజాజ్, రైమత్ బాషా పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య మహాసభ



ఇందల్వాయి: ఇందల్వాయిలో జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలణ సంస్థ ఆధ్వర్యంలో మహిల సమాఖ్య మహాసభను సోమవారం నిర్వహించారు. సమావేశానికి ఎంపీపీ రమేష్ నాయక్ హాజరై మాట్లాడారు. ఏపీఎం సువర్ణ మాట్లాడుతూ మహిళ సంఘాలకు గత సంవత్సరంలో 36 కోట్ల రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు.

పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలి



డిచ్‌పల్లి: ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో వంద శాతం సబ్సిడీపై ఇస్తున్న పండ్ల తోటల పెంపకం చేపట్టేలా రైతులను ప్రోత్సహించాలని ఎంపీడీవో టీవీఎస్ గోపిబాబు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ (ఈజీఎస్) సిబ్బందితో ఎంపీడీవో సమావేశం నిర్వహించారు. మండలంలో 65 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం లక్ష్యం కాగా ఇప్పటి వరకు 57 ఎకరాల్లో పండించేందుకు రైతుల నుంచి దరఖాస్తులు వచ్చాయన్నారు. పండ్ల తోటల పెంపకం కోసం ఉద్యానవశాఖ ఆధ్వర్యంలో మొక్కలు, మొక్కలు నాటేందుకు గుంతలు తీయడం, డ్రిప్ ఇరిగేషన్ పైపులు, ఎరువులు అందజేయడంతో పాటు రెండేళ్ల పాటు నిర్వహణ ఖర్చులు అందజేస్తారని తెలిపారు. అలాగే గ్రామాల్లో అంతర్గత మట్టిరోడ్ల నిర్మాణం, సామాజిక ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలన్నారు. ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, ఏపీవో సుధాకర్‌రెడ్డి, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక



సిరికొండ: జిల్లా స్థాయి క్రీడాలకు సిరికొండ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ కల్పన తెలిపారు. ధర్పల్లిలో నిర్వహించిన జోనల్ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అండర్–17 విభాగంలో కబడ్డీకి ఎం ప్రశాంత్, ఖోఖోకు ఎం రాజేశ్వర్, అండర్–14 విభాగంలో వాలీబాల్ పోటీలకు రాహుల్, దినేష్, కబడ్డీకి రాహుల్, శివప్రసాద్, ఖోఖోకు అరవింద్ ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఈ నెల 30న జిల్లా కేంద్రంలో జరిగే ఎస్‌జీఎఫ్ పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు.

గం గణపతయే నమః

నిజామాబాద్ సిటీ/ఖలీల్‌వాడి/సిరికొండ: వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మండపాల్లో గణపయ్యలకు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. పలు మండపాల వద్ద భక్తులకు అన్నదానం చేశారు. నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ ప్రతిమారాజ్ అన్నదానాన్ని ప్రారంభించారు. ఈస్ట్ బ్యాంకు కాలనీలో శివపుత్ర గణేశ్ మండలి ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు.



కంఠేశ్వర్ న్యూహౌసింగ్ బోర్డు కాలనీలో పూజలు చేస్తున్న భక్తులు



ఈస్ట్ బ్యాంకు కాలనీలో ఆటల పోటీల్లో పాల్గొన్న చిన్నారులు



గోప్య తండాలో..



బర్ధీపూర్‌లో అన్నదానం..



జిల్లా జనరల్ ఆస్పత్రిలో..

కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మి మోసపోవద్దు

- ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

జక్రాన్‌పల్లి: ఎన్నికల సమయంలో కాంగ్రెస్, బీజేపీ నాయకుల మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రూ.10 కోట్లతో సెంట్రల్ లైటింగ్, రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. జక్రాన్‌పల్లి, కేశ్‌పల్లి, సికింద్రాపూర్, బాలానగర్ గ్రామాల్లో రూ.18 కోట్ల నిధులతో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. కేశ్‌పల్లిలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఐదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని బాండ్ పేపర్ రాసిచ్చిన ఎంపీ ప్రజలను మోసం చేశారన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్నో పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా చూస్తామన్నారు. మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, జిల్లా ఒలింపిక్ సంఘం ఉపాధ్యక్షుడు, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఎంపీపీ విమల రాజు, జెడ్పీటీసీ తనుజా శ్రీనివాస్‌రెడ్డి, నట్ట భోజన్న, శ్రీనివాస్, చంద్రకళా బాల్‌కిషన్, మైదం మహేశ్వర్, గంగమణి, నిహారిక, మరియా సతీష్, గంగరెడ్డి, మున్నూరు గంగాధర్, మైదం రాజన్న, దేవరాజ్, కొమిరె రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

బాధిత కుటుంబానికి న్యాయం చేస్తా

జక్రాన్‌పల్లిలో యువకుడి దాడిలో గాయపడిన తేజశ్రీ కుటుంబానికి అన్ని విధాలా న్యాయం చేస్తానని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. ధర్నా చేస్తున్న గ్రామస్తులనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. నిందితులను చట్టపరంగా శిక్షించడానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



మోపాల్/సిరికొండ: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని చేపట్టిన సమ్మె సోమవారం నాటికి 15వ రోజుకు చేరుకుంది. మోపాల్‌లో సమ్మెకు అంగన్‌వాడీల గౌరవాధ్యక్షుడు రమేష్‌బాబు మద్దతు తెలిపారు. సిరికొండలో అంగన్‌వాడీ ఉద్యోగులు బోనాలతో నిరసన తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం నుండి పోచమ్మ ఆలయం వరకు బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. సమస్యలు పరిష్కరించేలా చూడాలని అమ్మ వారిని వేడుకున్నారు.

బాల్‌బ్యాడ్మింటన్ శిక్షణ ప్రారంభం



డిచ్‌పల్లి: నిజామాబాద్ జిల్లా సబ్‌జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ బాలికల జట్టుకు డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో సోమవారం శిక్షణ శిబిరం ప్రారంభించారు. జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి టి.విద్యాసాగర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ బి.సంగీత, బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్, జిల్లా హాకీ సంఘం ప్రధాన కార్యదర్శి రమణ, పీఈటీ జోత్స్న తదితరులు పాల్గొన్నారు. ఈనెల 30 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు ఆర్మూర్‌లో 42వ రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్ బాలుర, బాలికల బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు జరుగనున్నాయని, శిక్షణ పొందుతున్న క్రీడాకారులు టోర్నీలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గ్రూప్–1 రద్దు

నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గ్రూప్–1 పరీక్ష రద్దయిందని పీడీఎస్‌యూ నాయకులు అన్నారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయాలని వారు డిమాండ్ చేశారు. పరీక్ష రద్దుకు నిరసనగా సోమవారం గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో టీఎస్పీఎస్సీ బోర్డు, కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గణేశ్, అనిల్, నాగేష్, సందీప్, సంజీవ్, చందన, రంజాన్, ప్రశాంత్, సందీప్, కల్పన పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేయాలి

తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్ర ప్రభుత్వ చేతగానితనంతోనే గ్రూప్– 1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దయ్యాయని, ఇప్పటికైనా టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేసి చైర్మన్‌తో పాటు సభ్యులపై చర్యలు తీసుకోవాలని తెయూ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు కొమిరే శ్రీశైలం డిమాండ్ చేశారు. సోమవారం తెయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఎదుట ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్ష రెండోసారి కూడా రద్దు కావడంపై అభ్యర్థులు, నిరుద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. నిరుద్యోగులందరికీ టీఎస్‌పీఎస్సీ బోర్డు పై నమ్మకం పోయిందని విమర్శించారు. మహేష్, అభినయ్, అనిల్‌కుమార్, శంకర్, గజేందర్, సుమన్, అఖిలాష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

కామారెడ్డికి తరలిన ముదిరాజ్‌లు



డిచ్‌పల్లి/ఇందల్వాయి: కామారెడ్డిలో సోమవారం జరిగిన ధర్మయుద్ధం ర్యాలీ, మహాసభకు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని డిచ్‌పల్లి, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి, ధర్పల్లి, సిరికొండ, మోపాల్, నిజామాబాద్ రూరల్ మండలాలకు చెందిన ముదిరాజ్ సామాజికవర్గం సభ్యులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ సామాజికవర్గానికి అన్ని రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

కేసీసీకి దరఖాస్తు చేసుకోవాలి

సిరికొండ: పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కిసాన్ క్రెడిట్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని పశు వైద్యాధికారి బాబురావు తెలిపారు. ఈ పథకం ద్వారా ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెల పోషణ కోసం ఎలాంటి జామీను లేకుండా రూ.లక్ష అరవై వేల వరకు రుణం పొందవచ్చని తెలిపారు. అంతకంటే ఎక్కువ రుణం కావాలనుకుంటే జామీను ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులు మండల కేంద్రంలో గల ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు

నిజామాబాద్ సిటీ: రానున్న ఎన్నికల్లో బాజిరెడ్డి గోవర్ధన్‌కే మద్దతు తెలుపుతామని బ్యాంక్ కాలనీ వాసులు ప్రతిజ్ఞ చేశారు. సోమవారం బ్యాంక్ కాలనీ కమిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాజిరెడ్డికి మద్దతుగా ప్రతిజ్ఞ చేశారు. వెనిగల్ల సురేష్, రాజ్ కుమార్, రమేష్ కులకర్ణి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైద్యారోగ్యశాఖ ఉద్యోగుల ధర్నా

నిజామబాద్‌నాగారం: జిల్లాలో పనిచేస్తున్న వైద్యారోగ్యశాఖ ఉద్యోగులు సోమవారం కలెక్టరేట్ ఎదుట జీవో 142 రద్దు చేయాలని ధర్నా చేశారు. అనంతరం కలెక్టర్, వైద్య ఆరోగ్య శాఖాధికారి వినతిపత్రం అందజేశారు. జీవో 142 రద్దు చేయకపోతే అక్టోబర్ 10 నుంచి సమ్మెలోకి వెళ్తామన్నారు.

ఆశావర్కర్ల సమ్మె ప్రారంభం

మోపాల్: కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆశావర్కర్లు సోమవారం నుంచి మండలకేంద్రంలో సమ్మె ప్రారంభించారు. ముదక్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పని చేసే ఆశావర్కర్లు సమ్మెలో పాల్గొని నిరసన వ్యక్తంచేశారు. సమ్మెకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ బాబు మద్దతు పలికి మాట్లాడారు. నాయకులు రేణుక, సువర్ణ, విజయ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఎండీఎం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సుభాష్‌నగర్: మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చక్రపాణి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జీజీ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రధాన గేట్ ఎదుట ధర్నాకు దిగారు. డీఈవో వచ్చి వివరణ ఇచ్చే వరకూ కదిలేది లేదని భీష్మించుకొని కూర్చున్నారు. కలెక్టరేట్ ఏఓ ప్రశాంత్ కుమార్ అక్కడికి వచ్చినా కార్మికులను విన్పించుకోలేదు. చివరకు డీఈవో దుర్గాప్రసాద్ వచ్చి పెండింగ్ బిల్లులు, వేతనాలు రెండ్రోజుల్లో చెల్లిస్తామని హామీ నివ్వడంతో ధర్నాను విరమించారు. ఎండీఎం కార్మికుల ధర్నా, నిరసనతో సుమారు గంటకుపైనే కలెక్టరేట్‌లోనికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. సీపీఐ జిల్లా కార్యదర్శి పి సుధాకర్, హన్మండ్లు, రమేష్, సాయమ్మ, అంజలి, రఘురాం, నాగలక్ష్మీ, గంగాధర్, స్రవంతి, బాలరాజు, ఉమా, స్వరూప, భూమయ్య, వీరేశం పాల్గొన్నారు.



కార్మికులతో మాట్లాడుతున్న డీఈవో

నల్లబ్యాడ్జిలతో నిరసన

ఖలీల్‌వాడి: బోర్గాం(పి) ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు నల్లబ్యాడ్జీలు పెట్టుకొని నిరసన తెలిపారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా చార్జీలను పెంచాలని డిమాండ్ కృష్ణ, శేఖర్, అశోక్, రాజేందర్ రెడ్డి, జులైకా బేగం పాల్గొన్నారు.

మాధవనగర్ కుంట పూడ్చివేత ఆపేయాలి

సుభాష్‌నగర్: నగరశివారులోని మాధవనగర్ కుంట (పాంగ్రా బి) చెరువు పూడ్చివేతను ఆపేయాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అధ్యక్షుడు తోఫారం శేఖర్, కార్యదర్శి దుబ్బాక జనార్దన్ మాట్లాడుతూ సుమారు 100 కుటుంబాలు చెరువులో చేపలు పట్టుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. తమ సంఘానికి సంబంధించిన చెరువు మాధవనగర్ శివారులో 6 ఎకరాల్లో ఉందన్నారు. ప్రస్తుతం కొంతమంది ఆ చెరువును పూడ్చివేస్తున్నారని ఆరోపించారు. ఈవిషయమై హైకోర్టును ఆశ్రయించామని, ఆగస్టు 17న స్టే ఇచ్చిందని వారు పేర్కొన్నారు. తహసీల్దార్, ఎస్ఐ, నీటిపారుదలశాఖ, మత్స్యశాఖ ఏడీకి వినతిపత్రాలు అందజేసినా.. ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



ధర్నా చేస్తున్న మత్స్యకారులు

కార్యకర్తల జోలికొస్తే ఊరుకోం

సుభాష్‌నగర్: బీజేపీ కార్యకర్తల జోలికొస్తే ఊరుకోబోమని, సోషల్ మీడియాను ఎదుర్కోలేకే అక్రమ కేసుల పెట్టి అరెస్టులు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. బీజేపీ ఐటీసెల్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్, యువ మోర్చా నాయకుడు సాయిని సోమవారం అక్రమంగా అరెస్ట్ చేసి నాలుగో టౌన్‌కు తరలించిన విషయం తెలుసుకున్న ధన్‌పాల్ కార్యకర్తలతో పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. న్యాలం రాజు, నాగోళ్ల లక్ష్మీనారాయణ, బంటు రాము, మాస్టర్ శంకర్, సుక్క మధు, ఇప్పకాయల కిషోర్, గోపిడి వినోద్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



పోలీస్‌స్టేషన్ ఎదుట బీజేపీ నాయకులు

సిర్‌పూర్‌లో బంగారం చోరీ

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని సిర్‌పూర్ సర్పంచ్ సామ ముత్యంరెడ్డి ఇంట్లో ఆదివారం చోరీ జరిగింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో బీరువాలో ఉన్న 24 గ్రాముల బంగారు ఆభరణాలు గుర్తు తెలియని దుండగులు చోరీ చేశారు. ముత్యంరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

మైనారిటీ గురుకుల క్రీడలు ప్రారంభం

నిజామాబాద్‌నాగారం: ఉమ్మడి జిల్లాలోని మైనారిటీ గురుకులాలకు సంబంధించి బాలుర విభాగంలో క్రీడలు సోమవారం ప్రారంభమయ్యాయి. నాగారంలోని మైనారిటీ గురుకులంలో డీఈవో దుర్గాప్రసాద్ పోటీలను ప్రారంభించారు. ఈ నెల 27వరకు ఆటల పోటీలు జరుగుతాయన్నారు. కామారెడ్డి డీఎండబ్ల్యూవో దయానంద్, డీఐవో యూసుఫ్ అలీ, ఆర్ఎల్‌సీ బషీర్, విజిలెన్సుఆఫీసర్ షేక్‌హైమాద్ జీయా, కోఆర్డినేటర్ బంటు ప్రవీణ్, ప్రిన్సిపాల్ కిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,800	వెండి (కిలో)	77,000
22 క్యారెట్స్	56,240		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	30	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	20	40	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	16	30
జిల్లేసుకాయ	40	60	గోబిగడ్డ	15	30
కాకరకాయ	25	50	గోబిపువ్వు	25	50
వంకాయ	40	60	బీట్‌రూట్	35	60
పాలకూర	50	70	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	50	70	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	60	90
క్యాప్సికం	25	50			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	జవాన్(తెలుగు)- 10.10,1.20, 7.30,10.30; మార్క్ ఆంటోని(తెలుగు)-4.30
స్క్రీన్-2	సప్త సాగరాలు దాటి(తెలుగు)-10.30, 4.30, 10.30; మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి -1.30 7.30
స్క్రీన్-3	7/జీ బృందావన్ కాలనీ(తెలుగు) 1.20, 7.30; జవాన్(హిందీ)- 4.30; మార్క్ ఆంటోని(తెలుగు)-10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	జవాన్(హిందీ)- 11.30,3.05,6.40, 10.15
స్క్రీన్-2	7/జీ బృందావనకాలనీ(తెలుగు)-12.30, 10.20; మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి(తెలుగు) 4.00; మార్క్ ఆంటోని(తెలుగు) 7.10
స్క్రీన్-3	నచ్చినవాడు(తెలుగు)-11.00; మట్టికథ(తెలుగు)-2.00; ది నన్-2(ఇంగ్లీష్)- 4.10; ఖుషి(తెలుగు)- 6.45; మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి(తెలుగు)- 10.10
స్క్రీన్-4	మార్క్ ఆంటోని(తెలుగు)-1.25; అష్టదిగ్బంధనం(తెలుగు)-4.35; చీటర్(తెలుగు)-7.30
దేవి	7/జీ బృందవన్ కాలనీ-11.00,9.00; మార్క్ ఆంటోని(తెలుగు)-2.15,6.15
నటరాజ్	జవాన్(హిందీ)
లలితామహల్	మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి
విజయ్	జవాన్(తెలుగు)

సంక్షిప్తం

డాంబర్ ప్లాంట్ ఏర్పాటును నిలిపివేయండి

డిచ్‌పల్లి: మండలంలోని యానంపల్లి శివారులోని ఏర్పాటు చేస్తున్న డాంబర్ ప్లాంట్ పనులను వెంటనే నిలిపివేయాలని వీడీసీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ రాజేందర్‌ను కలిసి ఫిర్యాదు అందజేశారు.

నీటి శుద్ధియంత్రం ఏర్పాటు

సిరికొండ: మండలంలోని కొండపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2010–11 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు వాటర్ ప్యూరిఫయ్యర్‌ను ఏర్పాటు చేశారు. వారి బ్యాచ్‌లో అకాల మరణం చెందిన అజయ్ జ్ఞాపకార్థం మిత్ర ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి నీటి శుద్ధియంత్రం ఏర్పాటు చేయించారు. దానిని బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ మేనేజర్ మల్లేష్ సోమవారం ప్రారంభించారు. సర్పంచ్ రమేష్, సొసైటీ వైస్ చైర్మన్ అబ్బాస్, హెచ్ఎం లాల్‌సింగ్ పాల్గొన్నారు.

బాల సుబ్రహ్మణ్యం వర్ధంతి

నిజామాబాద్ సిటీ: తెలుగు వెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం గాయకుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం వర్ధంతి నిర్వహించారు. నగరంలోని సీతారాంనగర్ కాలనీ సమాఖ్య కార్యాలయంలో బాలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఆర్మీకి ఎంపిక

సిరికొండ: మండలంలోని కొండాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి కలిగోట నితీష్ ఆర్మీ ఉద్యోగానికి ఎంపికైనట్లు పీఈటీ సింధూజ తెలిపారు.

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ క్రికెట్ అకాడమి చెందిన అశ్వత్‌గౌడ్ ఆర్మీలో అగ్నివీర్‌కు ఎంపికయ్యాడు.జిల్లా రాష్ట్ర స్థాయిలో క్రికెట్లో రాణించాడు.

భగవద్గీత పుస్తకాల పంపిణీ

సుభాష్‌నగర్: రెంజల్ మండలం కందకుర్తిలో మంచాల శంకరయ్య గుప్త చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చైర్మన్ మంచాల జ్ఞానేందర్ 50 బగవద్గీత పుస్తకాలను సోమవారం రాత్రి పంపిణీ చేశారు.

సింహగర్జనకు ఆహ్వానం

నిజామాబాద్‌నాగారం: మాజీ ఎంపీ, పీపుల్స్ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు జోగేందర్ కవాడెను సోమవారం నాగ్‌పూర్‌లో జిల్లా మాలమహానాడు అధ్యక్షులు ఆనంపల్లి ఎల్లయ్య ఆధ్వర్యంలో కలిశారు. జిల్లాలో అక్టోబర్‌లో జరిగే మాలల సింహగర్జనకు రావాలని ఆహ్వానించారు. బత్తుల కిష్టయ్య, అశోక్, దయానంద్ సోలంకి, రాజు పాల్గొన్నారు

ఈ కేవైసీపై ఫిర్యాదు

ఖలీల్‌వాడి: రేషన్ కార్డుదారుల ఈ కేవైసీతో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు ఇబ్బందులు పడే అవకాశం ఉందని ఐద్వా అధ్యక్షురాలు అనిత, కార్యదర్శి సుజాత అన్నారు. పాత విధానమే కొనసాగించాలని వారు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

ఆర్థిక సాయం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని గాజులపేటకు చెందిన జానీ(23) సోమవారం మధ్యాహ్నం చనిపోయాడు. పేదకుటుంబం కావడంతో శ్రీలక్ష్మి చేయూత సేవా సమితి సభ్యులు మృతుడి తల్లికి రూ.7500 అందజేశారు. రమణాచారి, అలువాల లక్ష్మణ్, వేణుగోపాల్‌రావు, శ్యామ్‌కుమారు ఉన్నారు. చందూర్‌లో నిర్మిస్తున్న గోశాలకు శ్రీ లక్ష్మీచేయూత సేవా సమితి తరపున సోమవారం రూ.11 వేలు అందజేశారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

ఖలీల్‌వాడి: నగరంలోని శ్రద్ధానంద్ గంజ్‌లో పీడీఎస్ బియ్యం పట్టుకొని, సతీష్‌పై కేసు నమోదు చేశారు. టాస్క్‌ఫోర్స్ సీఐలు అజయ్‌బాబు, అంజయ్య, మూడో టౌన్ ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.